టిప్పర్ ఢీకొని సెక్యూరిటీ గార్డు మృతి

దుండిగల్, సెప్టెంబర్ 20: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ ఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. దుండిగల్ పరిధి డీ.పోచంపల్లిలోని 120 గజాల కాలనీకి చెందిన ముడి మ్యాల శంకరయ్య(62) గండిమైసమ్మ చౌరస్తా– మేడ్చల్ రోడ్డులోని నిమంత్రన్ కన్వెన్షన్ వద్ద సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు.

గురువారం రాత్రి శంకరయ్య నిమంత్రన్ వద్ద డ్యూటీలో ఉన్నాడు. అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో కన్వెన్షన్ ఎదుట ఉన్న రోడ్డు పక్కన తన స్కూటీపై కూర్చుని మరో సెక్యూరిటీ గార్డుతో మాట్లాడుతుండగా.. మేడ్చల్ నుంచి గండిమైసమ్మ చౌరస్తా వైపు వేగంగా దూసుకొచ్చిన టిప్పర్ అదుపుతప్పి స్కూటీని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో స్కూటీ ధ్వంసం కాగా.. కిందపడిపోయిన శంకరయ్య పైనుంచి టిప్పర్ దూసుకువెళ్లింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన శంకరయ్యను చికిత్స కోసం స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా.. పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి కొడుకు మహేశ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

28న జాతీయ లోక్ అదాలత్

నాంపల్లి కోర్టులు, సెప్టెంబర్ 20 (నమస్తే తెలంగాణ): ఈ నెల 28న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నారు. కక్షిదారులు రాజీ చేసుకునేందుకు ఇదొక మంచి అవకాశం. వివాహ సంబంధ, చెక్ బౌన్స్, ఎక్సైజ్, తగాదాలు, రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన కేసులను రాజీ చేసుకుని.. సమయాన్ని, డబ్బును ఆదా చేసుకునే అవకాశం ఉంటుంది. సికింద్రాబాద్, నాంపల్లి, మనోరంజన్ కోర్టు ప్రాంగణంలోని కోర్టులకు చెందిన కేసుల వివరాల ప్రకారం.. ఆయా పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు ఇరువర్గాలకు అవగాహన కల్పిస్తూ ఆయా కేసుల్లో రాజీకి ప్రయత్నిస్తున్నారు. అన్ని కోర్టుల సిబ్బంది, మెజిస్ట్రేట్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీసు అధికారులు లోక్ అదాలత్‌పై అవగాహన కార్యక్రమాలను కూడా చేపడుతున్నారు. హైదరాబాద్ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అరుణ కుమారి ఆధ్వర్యంలో లోక్ అదాలత్ ఏర్పాటుకు తగిన చర్యలు చేపట్టారు. ఎక్కువ సంఖ్యలో కేసుల పరిష్కార దిశగా కక్షిదారులకు సహాయ సహకారాలు అందించేందుకు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

నేడు జైలు అదాలత్

హైదరాబాద్ న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చంచల్‌గూడ జైలులో శనివారం జైలు అదాలత్‌ను ఏర్పాటు చేస్తున్నారు. కాంపౌండబుల్ సెక్షన్ల కింద నమోదైన కేసుల్లో నిందితులకు విముక్తి కలిగించేందుకు ఈ జైలు అదాలత్ ఉపయోగపడుతుంది. జైలులో ఉన్న సమయాన్ని కలుపుతూ నిందితులకు శిక్షను ఖరారు చేస్తారు. శిక్ష పూర్తి చేసుకున్న నిందితులు జైలు నుంచి విడుదలవుతారు. నాంపల్లి కోర్టులకు చెందిన మెజిస్ట్రేట్లు జైలులోనే జైలు అదాలత్‌ను నిర్వహిస్తారు. దీంతో జైలులో నిందితుల సంఖ్య తగ్గించేందుకు వీలు ఉంటుంది. జైలు అధికారుల సహకారంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు జైలు అదాలత్‌ను నిర్వహిస్తున్నారు.

పదేండ్ల కేసీఆర్ పాలనలో..

అద్భుతమైన ప్రగతి సాధించాం

మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు

ఏఎస్‌రావునగర్ డివిజన్ యువసేన విఘ్నేశ్వరుడి వద్ద ప్రత్యేక పూజలు చేసి, ప్రసంగిస్తున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, చిత్రంలో ఉప్పల్ ఎమ్మెల్యే బీఎల్ఆర్

కాప్రా, సెప్టెంబర్ 20: పదేండ్ల కేసీఆర్ పాలనలో హైదరాబాద్ అద్భుతమైన ప్రగతిని సాధించిందనీ, విఘ్నేశ్వరుడి ఉత్సవాలకు కేరాఫ్ అడ్రస్‌గా హైదరాబాద్ నిలుస్తున్నదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. శుక్రవారం రాత్రి ఏఎస్ రావునగర్ డివిజన్‌లో ఏర్పాటు చేసిన భారీ వినాయకుడి వద్ద ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషా సోమశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఇటీవల వచ్చిన వరదల వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజల కష్టాలు తొలగిపోవాలని ఆకాంక్షించారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో సాధించిన ప్రగతి దేశ ప్రజలందరికీ తెలుసునని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలను కష్టాల నుంచి కాపాడాలని ఆ విఘ్నేశ్వరుడిని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గన్‌మెన్ లేకుండానే ప్రజల కోసం రోజంతా తిరుగుతూ కష్టపడే తత్వమున్న డైనమిక్ లీడర్ అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని అభినందించారు. నిమజ్జనానికి తరలివెళ్తున్న యువసేన భారీ గణపతిని చూసేందుకు వేలాదిగా ప్రజలు తరలి వచ్చారు. అనంతరం హరీశ్‌రావు ఏఎస్‌రావునగర్ డివిజన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్‌రెడ్డి నివాసానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ నాయకులు కాసం మహిపాల్‌రెడ్డి, స్థానిక బీఆర్ఎస్ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్‌లో బంగారు పతకం

అభినందించిన రాచకొండ సీపీ సుధీర్‌బాబు

సిటీబ్యూరో, సెప్టెంబర్ 20 (నమస్తే తెలంగాణ): రాచకొండ కమిషనరేట్‌లో పనిచేసిన రిటైర్డ్ అకౌంట్స్ ఆఫీసర్ పెరుమాళ్ల ప్రదీప్‌కుమార్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో జాతీయ స్థాయిలో బంగారు పతకాన్ని సాధించాడు. ఉద్యోగంలో ఉన్న సమయంలో కూడా పలు పతకాలు సాధించిన ప్రదీప్‌కుమార్, రిటైర్డ్‌మెంట్ తరువాత కూడా పోటీల్లో పాల్గొని పతకాన్ని సాధించాడు. ఈ నెల 13 నుంచి 16వ తేదీ వరకు హర్యానాలోని సోనిపట్ సిటీలో జరిగిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో 83 కిలోల వెయిట్ కేటగిరీలో 390 కిలోల బరువును ఎత్తి మాస్టర్స్ –2 కేటగిరీలో ప్రథమ స్థానంలో నిలబడ్డాడు. ఈ సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబును శుక్రవారం ప్రదీప్‌కుమార్ కలిశాడు. సీపీ ఈ సందర్భంగా ఆయనను అభినందిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి విజయాలు మరిన్ని సాధించి తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖతో పాటు రాచకొండ కమిషనరేట్‌కు మరింత మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

కానిస్టేబుల్‌కు గుండె పోటు

దవాఖానకు తరలిస్తుండగా మృతి

సాయికుమార్ (ఫైల్)

ఎర్రగడ్డ, సెప్టెంబర్ 20: ఠాణాలో విధులు ముగించుకొని ఇంటికి చేరుకున్న కొద్ది సేపటికే గుండె పోటుకు గురైన కానిస్టేబుల్ మృతి చెందాడు. ఈ విషాద ఘటన కార్మికనగర్‌లో చోటు చేసుకుంది. కార్మికనగర్ నివాసి ఎం.సాయికుమార్ (40) బోరబండ ఠాణాలో పోలీస్ కానిస్టేబుల్. డ్యూటీలో భాగంగా గురువారం రాత్రి అతడు గస్తీ డ్యూటీ చేసి, శుక్రవారం ఉదయం ఇంటికి వచ్చాడు. ఇంటికి వచ్చిన కొద్ది సేపటి తర్వాత.. ఛాతిలో నొప్పి వస్తున్నదంటూ భార్యతో చెప్పాడు. కుటుంబసభ్యులు వెంటనే అమీర్‌పేటలోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలిస్తుండగా.. మార్గమధ్యంలోనే ప్రాణాలు విడిచాడు. 2010 బ్యాచ్‌కు చెందిన సాయికుమార్.. ఎస్సార్‌నగర్ పీఎస్ నుంచి బోరబండ ఠాణాకు బదిలీపై వచ్చాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అందరితో చనువుగా ఉండే సాయికుమార్ మృతి పట్ల బోరబండ ఠాణా సిబ్బంది సంతాపాన్ని తెలియజేశారు.

స్పోర్ట్స్ ఫర్ ఆల్ (ఎస్ఎఫ్ఏ) 2024-25 చాంపియన్‌షిప్‌లో భాగంగా అడ్వాన్స్‌డ్ అథ్లెట్ల కోసం ప్రత్యేకంగా క్రీడా పోటీలు జరుగనున్నాయి. ఇందులో భాగంగా హైదరాబాద్ వేదికగా ఎనిమిది క్రీడాంశాలతో తొలి ఎడిషన్ అక్టోబర్ 15 నుంచి మొదలుకానున్నది. ఈ ఎలైట్ కేటగిరీలో ఆయా నగరాల్లోని అత్యుత్తమ ప్లేయర్లను గుర్తించి, వారిని ప్రొఫెషనల్ అథ్లెట్లుగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని ఎస్ఎఫ్ఏ వ్యవస్థాపక సభ్యుడు రాజస్ జోషి తెలిపారు. హైదరాబాద్ తర్వాత ఎస్ఎఫ్ఏ చాంపియన్‌షిప్ పోటీలు బెంగళూరు, పుణె, ముంబైలో నిర్వహిస్తామని వెల్లడించారు. ఇదిలా ఉండగా.. జిల్లా, జోనల్, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించిన అథ్లెట్లకు ఎస్ఎఫ్ఏ ప్రాఎడిషన్‌లో అవకాశం కల్పించనున్నారు.

- హైదరాబాద్, ఆట ప్రతినిధి

భార్య హత్య కేసులో భర్తకు జీవితఖైదు

రంగారెడ్డి జిల్లా కోర్టులు, సెప్టెంబర్ 20 (నమస్తే తెలంగాణ): మద్యం మత్తులో భార్యపై దాడి చేసి హత్య చేసిన భర్త చిట్టోల్ల వీరయ్య(50)కు జీవిత ఖైదు, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ రంగారెడ్డి మూడో అదనపు జిల్లా న్యాయస్థానం తీర్పునిచ్చింది. అదనపు పీపీ రఘు కథనం ప్రకారం.. కర్మన్‌ఘాట్ నందనవనం కాలనీకి చెందిన వీరయ్యకు భార్యా, ముగ్గురు పిల్లలు ఉండగా.. ఇద్దరమ్మాయిల వివాహం చేశాడు. కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నారు. కొంత కాలంగా మద్యానికి అలవాటుపడ్డ వీరయ్య.. నిత్యం మద్యం తాగి భార్య జయమ్మ (45)తో గొడవపడటం మొదలుపెట్టాడు. శారీరకంగా, మానసికంగా వేధించసాగాడు. ఈ క్రమంలోనే 2022, డిసెంబర్ 22న మద్యం మత్తులో ఇంటికి వచ్చిన వీరయ్యను జయమ్మ నిలదీసింది. కోపంతో నిందితుడు కర్ర, పైపుతో జయమ్మపై దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన ఆమెను కుటుంబ సభ్యులు ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా.. డాక్టర్లు మృతి చెందినట్టుగా నిర్ధారించారు. మృతురాలి సోదరి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న మీర్‌పేట పోలీసులు.. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. తదుపరి దర్యాప్తు పూర్తి చేసిన పోలీసులు కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడు వీరయ్యకు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

ఖజకిస్థాన్ దేశంలో ఈ నెల 14,15 తేదీల్లో నిర్వహించిన అంతర్జాతీయ ఓపెన్ కేటగిరీ స్విమ్మింగ్ పోటీల్లో నగరానికి చెందిన 66 ఏండ్ల బీహెచ్ఈఎల్ విశ్రాంత జనరల్ మేనేజర్ స్విమ్మర్ సంజీబ్‌కుమార్ పాల్గొని 4 బంగారు పతకాలు, 2 కాంస్య పతకాలను సాధించి, జాతీయ పతాకాన్ని ఖజకిస్థాన్ దేశంలో ఎగురవేశాడు. ఇంగ్లిష్ ఛానల్ ఈదిన మొదటి మహిళా స్విమ్మర్ డాక్టర్ గంధం క్వీన్ విక్టోరియా, పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

- కాచిగూడ,సెప్టెంబర్ 20

గంజాయి రవాణా చేస్తున్న ముఠా అరెస్ట్

వివరాలు వెల్లడించిన మేడ్చల్ జోన్ డీసీపీ ఎన్.కోటిరెడ్డి

కేసు వివరాలు వెల్లడిస్తున్న మేడ్చల్ డీసీపీ ఎన్.కోటిరెడ్డి

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 20: ఒడిశా నుంచి తెలంగాణ మీదుగా ఢిల్లీకి ఎండు గంజాయిని తరలిస్తున్న ఓ ముఠాను పోలీసులు పట్టుకున్నారు. సుమారు రూ.33 లక్షల విలువజేసే ఎండు గంజాయిని స్వాధీనం చేసుకొని ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. శుక్రవారం పేట్ బషీరాబాద్‌లో డీసీపీ ఎన్.కోటిరెడ్డి ఈ కేసు వివరాలను వెల్లడించారు. ఇతర రాష్ట్రాల నుంచి ఓఆర్ఆర్ మీదుగా గంజాయి తరలిస్తున్నారంటూ గురువారం వచ్చిన సమాచారం మేరకు సైబరాబాద్ ఎస్ఓటీ టీం, రాజేంద్రనగర్, దుండిగల్ పోలీసులు నిఘా పెట్టారు. దుండిగల్‌లోని ఓఆర్ఆర్ ఎగ్జిట్ 5 వద్ద హోండా సిటీ కారును తనిఖీ చేయగా.. అందులో ఎండు గంజాయి బయటపడింది. దీంతో నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా.. ఒడిశా రాష్ట్రానికి చెందిన సునీంద్రకుమార్(25), లక్ష్మి(30) కలిసి ఒడిశా నుంచి ఢిల్లీకి గంజాయి తరలించేందుకు ఓఆర్ఆర్ మార్గాన్ని ఎంచుకొని పోలీసులకు పట్టుబడ్డారని డీసీపీ తెలిపారు. ఈ కేసులో ప్రధాన సూత్రదారులైన అమిత్ అగర్వాల్, రాజు, శివ పరారీలో ఉన్నారని, పట్టుబడిన నిందితుల నుంచి గంజాయితో పాటు 2 సెల్‌ఫోన్లు, కారును సీజ్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఓటీ డీసీపీ శ్రీనివాస్, అడిషనల్ డీసీపీ బి.శ్రీనివాస్‌రెడ్డి, మేడ్చల్ ఏసీపీ రమణారెడ్డి, ఎస్ఓటీ రాజేంద్రనగర్ ఇన్‌స్పెక్టర్ పి.రమణారెడ్డి, దుండిగల్ ఇన్‌స్పెక్టర్ పి.సతీశ్, సిబ్బంది పాల్గొన్నారు.

అట్టహాసంగా సీబీఎస్ఈ బాస్కెట్‌బాల్ టోర్నీ

హైదరాబాద్, ఆట ప్రతినిధి/ శామీర్‌పేట: శామీర్‌పేటలోని ఎక్సలేన్సియా వేదికగా సీబీఎస్ఈ–7 బాలికల బాస్కెట్‌బాల్ టోర్నీ శుక్రవారం అట్టహాసంగా మొదలైంది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ టోర్నీలో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అండర్–14, అండర్–17, అండర్–19 విభాగాల్లో ప్లేయర్లు పోటీ పడుతున్నారు. ఈ పోటీల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత బాస్కెట్‌బాల్ జట్టు ప్లేయర్ పుష్ప సెంథిల్‌కుమార్‌తో పాటు నార్మన్ ఇసాక్ (బాస్కెట్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు) హాజరయ్యారు. ఆటలో గెలుపు, ఓటములు సహజమని, ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ప్లేయర్లు ముందుకు సాగాలని పుష్ప పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వెంకట్, సీఈవో ఈశ్వరన్, రమేశ్, సెంటర్‌హెడ్ రమేశ్, ప్రిన్సిపాల్ నీరజ కౌశిక్, ఏకనాథ్ తదితరులు పాల్గొన్నారు.

నీటి శుద్ధి కేంద్రాల్లో.. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయండి

అధికారులకు జలమండలి ఎండీ ఆదేశం

సిటీబ్యూరో, సెప్టెంబర్ 20 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ మహా నగరానికి తాగునీరు సరఫరా చేస్తున్న కృష్ణా, గోదావరి ప్రాజెక్టులపై ఎండీ అశోక్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ట్రాన్స్‌మిషన్, క్వాలిటీ కంట్రోల్ విభాగం అధికారులతో ఎండీ సమావేశమయ్యారు. ట్రాన్స్‌మిషన్, ట్రీట్‌మెంట్ ప్లాంట్స్, వాటర్ క్వాలిటీ, క్లోరినేషన్ వివరాలపై చర్చించారు. ట్రాన్స్‌మిషన్ లైన్లు, నిర్వహణ, వాల్వ్ లీకేజీలు, ఆకస్మికంగా ఏర్పడే పైపులైన్ లీకేజీల పునరుద్ధరణ, చెల్లించిన వ్యయం మొత్తం.. తదితర వివరాలను ఆన్‌లైన్ పరిధిలోకి తీసుకురావాలని ఎండీ సూచించారు. నీటి శుద్ధి కేంద్రాల్లో రక్షణ వ్యవస్థను పటిష్టం చేసేందుకు గానూ ప్రతి ప్రాంగణంలో సీసీ కెమెరాలను అమర్చి పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో టెక్నికల్ డైరెక్టర్ రవికుమార్, ట్రాన్స్‌మిషన్ సర్కిల్ సీజీఎం రవీందర్‌రెడ్డి, జీఎంలు, డీజీఎంలు, మేనేజర్లు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ ఎంటమాలజీ విభాగంలో విజిలెన్స్ చర్యలు

మాతృ సంస్థకు సీనియర్ ఎంటమాలజిస్ట్ సంధ్య బదిలీ

సిటీబ్యూరో: దోమల పేరుతో దోపిడీ చేసిన సీనియర్ ఎంటమాలజిస్ట్ సంధ్యను మాతృసంస్థకు బదిలీ చేస్తూ జీహెచ్ఎంసీ కమిషనర్ నిర్ణయం తీసుకున్నారు. డిప్యూటేషన్‌పై కూకట్‌పల్లి జోన్‌లో సీనియర్ ఎంటమాలజిస్ట్‌గా కొనసాగిన సంధ్య ఫాగింగ్ చేయకుండానే బిల్లులు డ్రా చేయడం, ఒక్కో ఈఎఫ్ఏ నుంచి రూ.25వేలు వసూలు చేస్తున్నట్లు వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ విజిలెన్స్ విభాగం అధికారులు విచారణ చేసి కమిషనర్‌కు నివేదిక ఇచ్చారు. సంధ్యను మాతృసంస్థకు బదిలీ చేయగా.. కాంట్రాక్ట్ పద్ధతిలో కొనసాగుతున్న మరో ఐదుగురు అసిస్టెంట్ ఎంటమాలజిస్టులను ఉద్యోగం నుంచి తొలగిస్తూ సంబంధిత ఏజెన్సీకి ఆదేశాలు జారీ చేశారు.

నగరంలో ఆబ్కారీ దాడులు.. ఇద్దరి అరెస్ట్

సిటీబ్యూరో: నగరంలోని పలు చోట్ల ఆబ్కారీ అధికారులు దాడులు జరిపారు. ఈ దాడుల్లో ఇద్దరిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 6.855 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ పోలీసుల కథనం ప్రకారం.. ఒడిశా, మల్కాన్‌గిరి ప్రాంతానికి చెందిన ఆకాశ్ మాడి నగరానికి గంజాయి సరఫరా చేస్తున్నాడు. ఒడిశా నుంచి తీసుకొచ్చిన గంజాయిని ఎల్బీనగర్‌లో ఓ వ్యక్తికి ఇచ్చేందుకు వేచి చూస్తుండగా.. అప్పటికే సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ ఎస్ఐ బాలరాజు తన సిబ్బందితో కలిసి పట్టుకొని 5.155 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.

లాలాపేటలో..

కాకినాడ కేంద్రంగా నగరంలో గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి 1.700కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. కాకినాడకు చెందిన ఎలిషాబాబు ఏపీ నుంచి గంజాయి తీసుకొచ్చి నగరంలో విక్రయిస్తున్నాడు. శుక్రవారం లాలాగూడలో గంజాయి విక్రయిస్తుండగా.. సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌గౌడ్ తన బృందంతో కలిసి నిందితుడిని పట్టుకుని అరెస్టు చేశారు.

మిరప సాగులో గంజాయి..

మిరప, పత్తి సాగు మధ్యలో గంజాయి పండిస్తున్న భూమి పట్టాదారుపై ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేశారు. మిరప చేను మధ్యలో ఉన్న 20 గంజాయి మొక్కలను కూడా తొలగించారు. సంగారెడ్డి జిల్లా, బట్‌పల్లి మండలం, మరి వెళ్లి గ్రామానికి చెందిన జుట్టు చిన్న నర్సింహులు తన 30 గుంటల వ్యవసాయ భూమిలో మిరప, పత్తి పంటను సాగుచేస్తున్నాడు. వీటి మధ్యలో ఎవరికీ అనుమానం రాకుండా గంజాయి సాగు కూడా చేస్తున్నాడు. సమాచారం అందుకున్న ఆబ్కారీ అధికారులు శుక్రవారం చేనుపై దాడులు జరిపి, అక్కడున్న 20 గంజాయి మొక్కలను తొలగించి, భూమి పట్టాదారుపై కేసు నమోదు చేశారు. అయితే, గంజాయిని తాము విక్రయించమని, స్థానికంగా ఉన్న దేవాలయంలో జరిగే పూజల్లో భాగంగా వాడటం తమ ఆచారమని భూ యజమాని సహా స్థానికులు వచ్చి ఆబ్కారీ అధికారులకు విన్నవించడం గమనార్హం.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085 NT-331742

కేరళ ఆయుర్వేద పంచకర్మ

★శ్రీ రామాంజనేయ కేరళ ఆయుర్వేద పంచకర్మ, పటాన్ చెరు, స్పైన్ (వెన్నుపూస) సమస్యలు, డిస్క్ ప్రాబ్లమ్స్, పర్మినెంట్ క్యూర్ చేయబడును. సంప్ర: డా. సి.హెచ్.రావ్, ఫోన్: 9441279624. NT-331761

KIDNY STONES

★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం, 47 సం॥ అనుభవంతో 100% గ్యారంటీ. జయమార్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones, Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580. NT-332616

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-332636

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-332645

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి, మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9398709618. NT-333108

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-335055

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 20/09 చార్‌ధామ్ 26 వేలు 12 క్షేత్రా; 06/11 కాశీ 16 వేలు 7 క్షేత్రా; 25/11 రామేశ్వరం 19 వేలు 25 క్షేత్రా; 20/11 కామాఖ్యా + భూశీ 13 క్షేత్రా 30 వేలు స్లీపర్ బస్సు. @ 9908844377. NT-336713

★మహాదేవ టూర్స్: 12/10 సోమనాథ్ + 3 జ్యోతిర్లింగాలు 8 క్షే; 06/11 కార్తీకంలో కాశీ యాత్ర 9 నిద్రలు; 25/11 రామేశ్వరం యాత్ర 25 క్షే; 16/11 కామాఖ్య యాత్ర 7 క్షే; 10/12 సిమ్లా, మనాలి + నవదేవీలు @ 9908844377. NT-336721

OLD AGE HOME

★వృద్ధులు, Rtd. ఎంప్లాయిస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్, ఉప్పల్ మరియు ECIL- కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 8074327715. NT-331743

PLOT FOR SALE



★నాగార్జునసాగర్ హైవే యాచారం టౌన్‌లో గజం: రూ. 8,990/- DTCP అప్రూవల్ లేఅవుట్‌లో & కడ్తాల్ మైసిగండి దగ్గర గజం: 9,990/-. స్పాట్ రిజిస్ట్రేషన్, 25% పేమెంట్ చేసిన వారికి 5 గ్రా॥ గోల్డ్ ఫ్రీ. Ph: 9014297729, 8919631310. NT-333139

★సాగర్ హైవేలో 5 రకాల పండ్ల మొక్కలతో RRR రోడ్‌కి దగ్గరలో భూమి అమ్మబడును. ప్లాట్ సైజు: 605 గజాలు, 1210 గజాలు. వివరాలకు: 7989747927. NT-335057

★అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న శ్రీశైలం హైవేకి ఆనుకొని ఫోర్త్ సిటీకి అతి చేరువలో, ఫార్మాసిటీ దగ్గర, మైసిగండి టెంపుల్ వెనకాల DTCP అప్రూవల్ లేఅవుట్‌లో గజం: 11,000/–లకే ఓపెన్ ప్లాట్లు కలవు. Ph: 9603849814. NT-332577

★DTCP Layout @ Nandiwanaparthy (Yacharam) 10,299/- per Sq.yd.; YDTA Layout Yadagirigutta 9,299/- per Sq.yd. Call for more Details: 9553147826. NT-325791

★ఘటికేసర్‌లో కలిసిన GHMCలో HMDA ప్లాట్లు తక్కువ ధరకు కలవు. ఇప్పుడే ఇళ్లు కట్టుకోవచ్చు. కొన్ని ప్లాట్లు కలవు. 9704695889, 9505980640. NT-332599

FLAT FOR SALE

★Neredmet Near Ramakrishna Puram MMTS Rly. Stn. 2 & 3 BHK Dlx. flats with Occupancy Certificate, No GST, Community of 75 Flats. Ph: 9849529518, 9440148865. NT-1308

WANTED

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుట కొరకు స్త్రీ, పురుషులు, గృహిణులు, రిటైర్డ్, విఆర్ఎస్ మరియు ఎల్ఐసి వారు కావలెను. (పూర్తిరోజు), (కొంత సమయం). వయస్సుతోకానీ చదువుతోకానీ సంబంధం లేదు. అర్హత, అనుభవాన్నిబట్టి హోదా నిర్ణయించబడును. సంప్రదించండి: 8317650709. NT-336708

★ఇంట్లో ఇంటిపని, వంటపని చేయుటకు ''ఆంధ్ర ఆడ వంటమనిషి'' కావలెను. మంచి జీతం + ఫ్రీ ఫుడ్ + ఫ్రీ వసతి ఇవ్వబడును. ఫోన్: 9985168764. NT-331680

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో Sales & Door to Door మార్కెటింగ్ చేయడానికి Males & Females కావలెను. Quali: Inter, Degree. మంచి Salary + కమీషన్. Office: Uppal. 8341205679. NT-336719

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ. 8K to 20K మరియు టీం లీడర్స్ శాలరీ: 25K to 1 Lakh వరకు. ఇన్సెంటివ్ + అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9440515793. NT-333138

★డ్రైవర్ అవసరం!